క్లుప్తంగా

షీటీం ఆధ్వర్యంలో అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న షీటీం పోలీసులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని నారాయణ స్కూల్‌లో గురువారం షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఎస్ఐ నరేష్ మాట్లాడారు. ఫోక్సో చట్టం, సైబర్ క్రైం, సోషల్ మీడియా వలన కలిగే నష్టాలను వివరించారు. మిషన్ పరివర్తనలో భాగంగా డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం తీవ్రంగా నష్టపోతారని వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రభాకర్, హోంగార్డు అలీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి రుణాలను రికవరీ చేయాలి



ఆర్పీలతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

నాగార్జునసాగర్ : శ్రీనిధి రుణాలు తీసుకున్న మహిళా గ్రూపుల సభ్యులు తిరిగి రుణాలు చెల్లించేలా ఆర్పీలు చర్యలు తీసుకోవాలని నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణాల రికవరీలో నందికొండలోని ఆర్పీలు వెనుకబడి ఉన్నారని, రుణాలు తీసుకున్న వారు చెల్లిస్తే మరికొంత మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఫిబ్రవరి 10వతేదీ వరకు 100శాతం రుణాలు రికవరీ చేయాలన్నారు. సమావేశంలో అనంతకిషోర్, శ్రీలేఖ, శివాజీ, బక్కయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : నల్లగొండ పట్టణంలో ఫిబ్రవరి 17, 18వతేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ 45వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉందన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, అంజనేయులు, అన్వేష్, హరీష్, ఫయాజ్, అఖిల్ తదితరులున్నారు.

పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో భూముల డిజిటలైజ్



ఐలాపురంలో రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ : మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో తమ వ్యవసాయ, ఇతర భూములు పట్టాబదిలీ కాకుండా ఉన్న వాటిని డిజిటలైజేషన్ చేయనున్నట్లు తహసీల్దార్ హరిబాబు తెలిపారు. గురువారం పైలట్ ప్రాజెక్టుగా కొన్ని గ్రామాల్లో పట్టాదారులకు డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఐలాపురం, ఊట్లపల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని ఐలాపురం, గ్రామపంచాయతీలో 78, ఊట్లపల్లి గ్రామపంచాయతీలో 68 సాదాబైనామాలను పట్టాదారులు డిజిటలైజేషన్ చేసుకోలేదని, రైతులను సమన్వయ పరిచి డిజిటలైజేషన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ సత్యనారాయణ ఉన్నారు.

పరిశోధనకు ప్రాజెక్టు కీలకం

రామగిరి(నల్లగొండ): రీసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్టు రిపోర్టు పరిశోధనకు కీలకమని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సాలయ్య అన్నారు. ఎన్జీ కళాశాలలో కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రీసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్టు రిపోర్ట్ అనే అంశంపై గురువారం విద్యార్థులకు విస్తృతోపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు రిపోర్టు రూపొందించడపై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కామర్స్ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ జె. నాగరాజు, బిజినెస్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్ సావిత్రి, కామర్స్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

‘పీహెచ్‌సీ’ ఏర్పాటుకు మోక్షం

- నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- రూ.1.43కోట్లతో నిర్మించనున్న నూతన భవనం
- అందుబాటులోకి రానున్న ప్రభుత్వ వైద్యం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు నిధులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. తిరుమలగిరి గ్రామపంచాయతీ మండల కేంద్రంగా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్నా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు మాత్రం మరిచింది. దీంతో మండల ప్రజలకు సరైన ప్రభుత్వ వైద్యం నానా ఇబ్బందులు పడాల్సివస్తుంది. ఏ చిన్న జబ్బు చేసినా దూర ప్రాంతాలైన హాలియా, నాగార్జునసాగర్, మిర్యాలగూడ పట్టణాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి. అంత దూరం వెళ్లలేని వారు గ్రామాల్లో ఉన్న ఆర్ఎంపీ వైద్యులను, ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటైన నేరేడుగొమ్ము, గట్టుప్పల్‌తో పాటు, తిరుమలగిరి(సాగర్) మండలంలో నూతన భవన నిర్మాణానికి రూ.1.43కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో త్వరలో మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి రానుంది.



తిరుమలగిరి ప్రధాన సెంటర్

తప్పనున్న ఇబ్బందులు..

అనుముల, పెద్దవూర, నిడమనూరు మండలాల్లోని గ్రామాలను కలుపుకొని తిరుమలగిరి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. ఆయా మండలాల నుంచి వచ్చిన గ్రామాలకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నేటికి ఆ మండలాల పరిధిలోనే ఉంది. అన్ని పనులకు ఆ గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వస్తుండగా, ఆస్పత్రి విషయంలో మాత్రం పాత మండలాలకే వెళ్లాల్సిన పరిస్థితి. ఈ పంచాయతీలు కూడా తమ మండలాల నుంచి విడిపోవడంతో ఆ గ్రామాల బాధ్యతలు తమకేమి పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం మండలానికి నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఇక నుంచి ఇబ్బందులు తప్పనున్నాయి.

అందుబాటులోకి ప్రభుత్వ వైద్యం..

మండలంలోని 34గ్రామపంచాయతీలకు గాను 20గ్రామపంచాయతీలకు పైగా గిరిజన తండాలు ఉన్నాయి. దీంతో గ్రామాల ప్రజలతో పాటు, గిరిజన తండాలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా మిలిపోయింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తే ఎన్నో ఏళ్లగా మండల ప్రజలు ఎదురుచూస్తున్న ప్రభుత్వ వైద్యం అతి తొందరలోనే అందుబాటులోకి రానుంది.

నిధులు కేటాయించడం హర్షణీయం



మండలంలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించడం సంతోషంగా ఉంది. ఇక్కడ ఆస్పత్రి లేకపోవడంతో ఏ చిన్న జబ్బు చేసినా ప్రైవేట్ వైద్యుల వద్దకు పోవాల్సి వస్తుంది. ప్రభుత్వ ఆస్పత్రి ఇక్కడే ఏర్పాటైతే ఆ బాధలు తప్పనున్నాయి. వీలైనంత తొందరలో ప్రజలకు అందుబాటులో తీసుకురావాలి.

– మేరావత్ మునినాయక్, నాయకునితండా

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



ఎనిమిది సంవత్సరాలుగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఇక్కడి సమస్యను గుర్తించి ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి నిర్మాణానికి నిధులు కేటాయించే విధంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు. పనులు ప్రారంభించి త్వరలో మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

– పెంకీసు పాపిరెడ్డి, మాజీ సర్పంచ్, అల్వాల

రాష్ట్రంలో ప్రజాదరణ కోల్పోయిన కాంగ్రెస్

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మిర్యాలగూడ : కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో రాష్ట్రంలో ప్రజాదరణ కోల్పోయిందని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపుమేరకు గురువారం పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు 420 హామీలు ఇచ్చి అధికారం చేపట్టి సంవత్సరం దాటినా ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి పథకాలు అమలయ్యేలా చూడాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ఎండీ.మోసిన్‌అలీ, యూసుఫ్, ఇలియాస్‌ఖాన్, అంగోతు హాతీరాంనాయక్, పాలుట్ల బాబయ్య, చౌగాని భిక్షంగౌడ్, ప్రసాద్, రఘుమారెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, అయోధ్య, శ్రీనివాస్‌రావు, వెంకన్న, షోయబ్, దుర్గాప్రసాద్, నాగరాజు, ధనమ్మ, రమేష్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

హాలియా : హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ అనుముల మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం హాలియా పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఆ పార్టీ నేతలు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సతీష్‌రెడ్డి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, పెద్దవూర మండల అధ్యక్షుడు రవినాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, నాయకులు నల్లగొండ సుధాకర్, సురభి రాంబాబు, బందిలి పెద్ద సైదులు, వెంకటయ్య ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతూనే



మిర్యాలగూడ : గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

ఉంటామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో గల గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేండ్ల వెంకట్‌రెడ్డి, నాసర్‌రెడ్డి, పగడాల పెద్దిరాజు, కార్తీక్, శ్రీను, బాబు, మల్లిఖార్జున్, కోటిరెడ్డి, శ్రీను, లక్ష్మణ్, రవి, అంజనేయులు వెంకటేశం, గోపి, ప్రశాంత్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

నాగార్జునసాగర్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420రోజులు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం నందికొండ మున్సిపాలిటీ పైలాన్‌కాలనీలోగల గాంధీ విగ్రహానికి స్థానిక బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమేష్‌జీ, పార్టీ నాయకులు సపావట్ చంద్రమౌళినాయక్, శేఖరాచారి, మన్సూర్, పిట్ట సైదులు, చంద్రయ్య, షరీఫ్‌బాబా, వీరయ్య, సైదులు పాల్గొన్నారు.

త్రిపురారం : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420రోజులు అవుతున్నా 420 హామీలు అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు గురువారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కామర్ల జానయ్య, పావనగుండ్ల వెంకటాచారి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, అనుముల శ్యాంసుందర్‌రెడ్డి, షేక్ దస్తగిరి, జంగిలి శ్రీనివాస్, భైరం కృష్ణ, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మజ్జిగపు వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అనుముల సుధాకర్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



హాలియాలో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఫిబ్రవరి 4న మందుల పంపిణీ

మిర్యాలగూడ : మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో ఫిబ్రవరి 4న క్యాన్సర్ నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయుర్వేద వైద్యుడు పండిట్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు ధనావత్ చిట్టిబాబునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆయుర్వేద వైద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బోధిధర్మ బయో ఎంజైమ్ ఫౌండేషన్ ద్వారా వరల్డ్ క్యాన్సర్‌డే ఫిబ్రవరి 4న 10వేల మందికి క్యాన్సర్ నివారణ మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీదేవి

చింతపల్లి : గ్రామీణ ప్రాంతాల ప్రజలు కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలని మండల ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు రాగిరంగు మచ్చలు తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కాళ్లు, చేతులు కండరాలలో బలహీనత, నరాల తిమ్మిర్లు ఎక్కడ ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు నేటి నుంచి ఫిబ్రవరి 13వరకు అన్ని గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గుడిపల్లి ఎంపీడీఓగా పద్మ

పెద్దఅడిశర్లపల్లి : జిల్లాలో నూతనంగా ఏర్పడిన గుడిపల్లి మండల ఎంపీడీఓగా ఎస్.పద్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆమె గుర్రంపోడ్ ఎంపీఓగా కొనసాగుతున్నారు. మండల కేంద్రంలో పాత పీహెచ్‌సీ భవనంలో ఎంపీడీఓ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. అక్కడి పనులను ఎంపీడీఓ పద్మ గురువారం పరిశీలించారు. పరిపాలనా సౌలభ్యం కోసం 2023 ఆగస్టు 7న 11 రెవెన్యూ గ్రామాలతో అప్పటి ప్రభుత్వం గుడిపల్లి మండలాన్ని ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2023 అక్టోబర్ 4న రెవెన్యూ కార్యాలయాన్ని ప్రారంభించారు. మూడు రోజుల క్రితం మండల పరిషత్ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కార్యాలయానికి అవసరమైన ఎంపీడీఓ, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు, అటెండర్లను నియమించింది.

శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణానికి వేళాయే

- అవంతిపురంలో ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు
- ఫిబ్రవరి 3న స్వామివారి కల్యాణం



ఆలయంలోని ఉత్సవమూర్తులు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని అవంతిపురం కొండపై వెలిసిన శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులు కోరిన కోర్కెలు తీర్చేదేవుడిగా భక్తుల నమ్మకం. సతీసమేతుడైన స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఫిబ్రవరి 3న అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఆలయాలకు రంగులు వేయడంతో పాటు విద్యుత్‌దీపాలతో అందంగా అలంకరించారు. ప్రతి సంవత్సరం మాఘమాసం శుద్ధ పంచమి, ఉత్తరాభాద్ర నక్షత్రయుక్త శుద్ధలగ్నంలో ఫిబ్రవరి 3న ఉదయం 10గంటలకు శ్రీవేంకటేశ్వరుడి కల్యాణాన్ని నిర్వహించనున్నారు.



అవంతిపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం

స్వామివారి వేడుకలు ఇలా..

- ఫిబ్రవరి 2న ఉదయం 4:30గంటలకు సుప్రభాతసేవ, గోసేవ, బిందే తీర్థం, పంచామృత స్నానం, సహస్రనామార్చనలు, నిరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాదం వంటివి చేపట్టనున్నారు. ఉదయం 8:30గంటల నుంచి 11:30గంటల వరకు, సాయంత్రం 6గంటలకు హోమాలు, పున్యాహవచనం వంటి తదితర పూజలు నిర్వహించనున్నారు.
- 3వ తేదీ ఉదయం 6గంటలకు అభిషేకాలు, ఎదుర్కోలు, నిత్యహోమంతో పాటు ఉదయం 10గంటలకు స్వామివారి కల్యాణం, సాయంత్రం పారమాత్మమిక హోమం, నిరాజన మంత్ర పుష్పం చేపట్టనున్నారు.
- 4వ తేదీ ఉదయం 7గంటల నుంచి 11గంటలకు వివిధ రకాల పూజలు, సాయంత్రం 7గంటలకు ధ్వజారోహణ, పూర్ణాహుతి, ద్వాదశ ప్రదక్షిణలు, నీరాజన మంత్ర పుష్పం వంటి కార్యక్రమాల అనంతరం స్వామి వారి పవళింపు సేవల నిర్వహించనున్నారు.

సౌరవిద్యుత్ వినియోగంతో అధిక ప్రయోజనాలు

- డీఆర్‌డీఓ పీడీ శేఖర్‌రెడ్డి

త్రిపురారం : సౌర విద్యుత్ ప్లాంట్‌లతో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌తో వ్యవసాయం, పెద్ద, చిన్న పరిశ్రమలకు అధిక ప్రయోజనాలు ఉంటాయని డీఆర్‌డీఓ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్‌ప్లాంట్‌లను ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గురువారం నిడమనూరు మండలంలోని తుమ్మడం, నిడమనూరు, ముప్పారం, గుంటిపల్లి, త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి, రాగడప గ్రామాల్లోని సబ్‌స్టేషన్‌ల పరిధిలో సోలార్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉన్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ శేఖర్‌రెడ్డి మాట్లాడారు. గ్రామాల్లోని మహిళ సంఘాల్లోని మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యాపార అవకాశాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమలో పాండురంగారావు, ఏపీఎం అశోక్, ఆర్‌లు సైదులు, సంతోష, సీసీలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మొల్కచర్లలో ప్రభుత్వ భూమి పరిశీలన

అడవిదేవులపల్లి : మండలంలోని మొల్కచర్ల గ్రామంలో గల 173వ సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిని గురువారం జిల్లా స్థాయి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ శేఖర్‌రెడ్డి మాట్లాడారు. సౌర



త్రిపురారం : రాగడపలో ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ పీడీ శేఖర్‌రెడ్డి

విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిని పరిశీలించినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, తెలంగాణ పునరుత్పాదక ఇందన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సౌర విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ ఊర్జ సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సమభావన సంఘాలు, రైతులు స్వంత వ్యవసాయ భూముల్లో సోలార్ పవర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూమిని పరిశీలించిన వారిలో టీఎస్ రెడ్‌కో డీఎం పాండురంగారావు, ఇన్‌చార్జ్ మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మోసిన్‌బిన్ అహ్మద్, విద్యుత్ ఏఈ శ్రీనునాయక్, ఆర్ఐ శ్యాం, ఏపీఓ సూరానాయక్, ఏపీఎం శేషయ్య తదితరులున్నారు.

వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండలంలోని కొండభీమనపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఉచిత వైద్యశిబిరాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు మరింత చేరువవుతాయన్నారు. కార్యక్రమంలో పల్లా ప్రవీణ్‌రెడ్డి, చింతపల్లి సుభాష్, మహేష్‌రావు, క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ, మల్లయ్య, బుచ్చయ్య, భిక్షమయ్య, రవి, కృష్ణ ఉన్నారు.

17న బహిరంగ వేలం

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వాడపల్లి శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయం వద్ద కొబ్బరికాయలు, పూజా సామగ్రి, లడ్డూ, పులి హోరా విక్రయించేందుకు, అదేవిధంగా వాహనాల పార్కింగ్ రుసుముల వసూలు చేసుకునే హక్కుకుగాను ఫిబ్రవరి 17న ఉదయం 11గంటలకు ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ బి.జ్యోతి గురువారం తెలిపారు. 20-2-2025 నుంచి 19-02-2026 వరకు గల కాలపరిమితిలో విక్రయాలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.10వేల డిపాజిట్ చెల్లించాలన్నారు.

మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : ప్రతిఒక్కరూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడి జీవితం ఆదర్శప్రాయం

హాలియా : జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శప్రాయం కావాలని పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్ అన్నారు. గురువారం అనుముల మండలంలోని నాయుడుపాలెంలో మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శివకోటి వీర్రాజు, నాయకులు దుండిగల జయమ్మ, అక్కిన త్రిమూర్తులు, మేగావత్ పాండునాయక్, సాయియాదవ్, రవీంద్ర, నర్సింహ ఉన్నారు.

దేవరకొండ : ప్రతిఒక్కరూ మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడవాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణకుమారి, రాకేష్, ఆంజనేయులు, జగమంతు, రవికుమార్, రమాకాంత్, జహంగీర్, తదితరులున్నారు.



మిర్యాలగూడ : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, చిత్రంలో శంకర్‌నాయక్

వివిధ సంఘాల ఆధ్వర్యంలో..

పట్టణంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంబాలపల్లి వెంకటయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ మాట్లాడారు. గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సుగుణయ్య, పొట్ట సుగుణయ్య, విజయ్, అంజనేయులు ఉన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వరనగర్‌లో ఆర్యవైశ్య సంఘం, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తెరెడ్డిపల్లి రాములు, ముచ్చర్ల యాదగిరి, వీకే శ్రీను, కొక్కుల నారాయణ, ఎల్లంకి అశోక్, ఖాలీదు, ప్రసాద్, జగదీష్, తదితరులున్నారు.



హాలియా : నాయుడుపాలెంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చింతపల్లిలో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

గాంధీ గుడిని సందర్శించిన విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి వద్ద నిర్మించిన జాతిపిత మహాత్మాగాంధీ గుడిని గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం రజితమ్మ ఆధ్వర్యంలో సందర్శించారు. గాంధీ గుడిని సందర్శించిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు సుకన్య, సునంద, జ్యోతి, జయంతి, ప్రవంతి, పార్వతి, ఇందిర, మాధవి తదితరులున్నారు.



దేవరకొండ : మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

తహసీల్దార్‌కు వినతి

త్రిపురారం : నిడమనూరు మండల కేంద్రంలో 40ఏళ్లుగా నివాసం ఉంటున్న దళితుల ఇండ్లను కూల్చడం దారుణమని, బాధిత ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రూ.20లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. గురువారం నిడమనూరులో దళితుల ఇళ్లను కూల్చడానికి వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రోడ్డున పడిన కుటుంబాలకు వెంటనే ఇంటి స్థలం కేటాయించి తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బొజ్జ చిన్నమాదిగ, బొజ్జ పుల్లయ్య, చిన్న శేఖర్, శివ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

మిర్యాలగూడ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులు పొందిన దామరచర్ల తహసీల్దార్ జవహర్‌లాల్, మండల వైద్యాధికారి ఆడావత్ నాగేశ్వర్‌రావును స్థానికంగా గురువారం సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాశ్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌నాయక్ మాట్లాడుతూ.. అధికారులు ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర అవార్డులు పొందాలని కోరారు. కార్యక్రమంలో ధీరావత్ మోహన్‌నాయక్, వీరానాయక్, సచిన్‌నాయక్, బాలునాయక్, ప్రసాద్‌నాయక్, మున్నానాయక్, అమృనాయక్, శారదా, మంగ్తానాయక్ ఉన్నారు.